
ఓం శ్రీ సాయిరాం

శ్రీ సాయి సుదర్శనగీత

స్థితి పటలం



ఓం శ్రీ పరమాత్మనే నమః

సాయి శివహరి ఓం

నవమ అధ్యాయము — రాజ విద్యా, రాజ గుహ్యా యోగము

(1) (16-10; నలభై ఎనిమిదవ రోజు)

| | |
|---|---|
| 1. | కనగలవా కలడు శాయి..కనుమా కృప గల సాయి<br>కనగ సాయి సర్వం కలడు శాయి కన సాయిని కనగలడు శాయి....! |
| 2. | కన్నావా సాయి కృపను కన్నది కల కాదేది : సర్వం సాయి<br>కంటావు శ్రద్ధా, సబూరీ వుంటే ..కళ్ళకు విందై సాయి రసవాహిని పసందై....! |
| 3. | సద్గురువు సాయిని కన..సర్వస్య శరణాగతి అన సర్వం తానై నిలుచును సరగున సాయినాథుని కనుమా..! |
| 4. | కనవో కనవా కన్నులు విప్పి..కన్పించు కరుణామూర్తి సాయిగా<br>కలత వలదు, వదలకు కన్నీరు కదలకు, కదలకు నా సన్నిధి శాంతి నిచ్చు....! |
| 5. | పుట్టిన నాడే తెలుసు తాగిట్టెదనని..గట్టిగా సాయి చరణం పట్టిన<br>పట్టునా ఈ గతి గొంతుక మునగ సర్వస్య శరణాగతి సేయ సాయి గావక పోడా...! |

| | |
|---|---|
| 6. | కాయము వీడిన నేమి..కాచెద శరణన్న సాయి శక్తినై<br>దుఃఖము వదులు నా ధుని మంటల్లోన...ద్వారక రాగ సుఖసౌఖ్యమిత్తు ; క్షమించు స్వామినై....! |
| 7. | యోచన మంచిదైన యాచన చేసిన తరుగు లేదు సంకోచన లేదా...<br>లోకుల నోరు గొట్ట రౌరవ నరకాదుల బోదువే పాపివై....! |
| 8. | కరుణామయి ద్వారకే గదా ! కోరిన కోర్కెల దీర్చ కల్ప వృక్షము<br>కాలము గడప నేల కోరుము రక్ష కాదనదేది సమాధి నుండిచ్చు జగద్రక్ష....! |
| 9. | ఇచ్చుటకు నేనుండ వచ్చుటకేమి నిచ్చగించవే కారణమేమి ఖర్మము కప్పురమై కరగ స్వామిని కనుమా....! |
| 10. | మతమును గలుపు మంట ! కులమును తొక్కు కుతక బంట !<br>మమత మానవతా సమాఖ్యతల సచ్చిదానంద మూర్తి సాయిని నేను....! |

(2) (17-10; నలభై తొమ్మిదవ రోజు)

| | |
|---|---|
| 11. | భక్త నాకై నీ వన్వేషింపనేల భక్త వాత్సల్యంబున నీకై దిగి వత్తునే<br>భక్తిన్ నీలో నింపినన్ చాలు భక్తుల కొరకై భగవంతుడే అన్వేషింపడే....! |
| 12. | నేనే బంధాలకును కట్టుబడ భక్తిని మించిన బంధమేదిన్ లేదు నాకు<br>రావేల భవ బంధములు తెంచి..భక్తిన్ మించి నేను వాంఛింతువేని నిల్వనా నీ చెంత....! |
| 13. | నీ సంబంధములు బహు వింత..శ్రీకాంత నను బ్రోతువే అన్న దీర్తున్ చింత<br>అహో భక్తుని కొరకు భగవంతు డన్వేషింపడే....! |
| 14. | భగవంతుడై నేను బ్రతిమాలినా నింత, సఖ్యతగా నీ చింత చెప్పి, నా నింత,<br>తండ్రినై అరిచి, మాతనై చెప్పితి, గురువునై బోధించి ఇది ఎన్నో వింత, కనలేదా కను అవని అంత....! |
| 15. | చెవులున్న దెందుకు చెప్పించుకోనింక భక్తులకు బందీని.. బానిసని నేనే భక్తుని వినతులే నాకు ఆనతులు<br>దిగివచ్చి, అడిగిన నేనే దీనుడై నిల్చిన భక్తేదిరా నింత, ముక్తేదిరా నీకు....! |
| 16. | ముష్టెత్తి బతికినా మూడే పిడికిళ్లు చాలు ధర్మంగా దారి బత్తెముగా నువు గట్టు గంటేదో నీ వెంట రాదు<br>నువు పెట్టే ధర్మమే నింతై, నంతై మరు జన్మల మరింతై వెంటొచ్చు.....! |
| 17. | నీవారు నీవెంట రారు బొందల్లో పెట్ట నీ ఖర్మాలధీనం పుణ్యబేరాల సారం ఇది తెలిసి బ్రతుకు<br>భగవంతుడే భక్తుల నన్వేషించు రోజు కృష్ణుడై చెప్పితి ఆ భగవద్గీత..సాయినై రాసితి ఈ సుదర్శన గీత....! |
| 18. | బుడి, బుడి రాగాల బుడత నడకల నుండి .. ఎడ, పెడ చెప్పితి, ఎందుకో ఏడుపు<br>బుద్ధేమి లేదురా ఏనాడు వచ్చు నీకు సుబుద్ధి శుద్ధ బుద్ధావతారం ఏలరా నీకు ?<br>భక్తావతారమే మేలురా నీకు భక్తుల చేర భగవంతుడే నన్వేషింప నేర్తునే నీ వేళ.....! |

| | |
|---|---|
| 19. | ఈవేళ, ఆవేళ, నేవేళ, కాహాళముపై నర్తించి, నర్ధించి చెపితి<br>వర్తించి, అర్ధించి నీ బ్రతుకు అర్పణము చేయి....! |
| 20. | ఎండలో వడియాలు పెట్టంగ లేదా? వర్షాల తడి బట్ట, మడి బట్ట కట్టంగ లేదా<br>పెద్దలకున్ తిథులు తిడుతూ పెట్టంగ నేల.... మనసు కల్మషమేనాడు కడుగంగ నేర్తువో....! |
| 21. | కాంతునా నా కనుల భక్తార్తి  భంజన సాయి ప్రభంజన..వేదాల చెప్పాను వాదాల చెప్పాను<br>బ్రతిమాలి చెప్పాను బెదిరించి చూసాను ..ఖర్మేమిరా ! కరోడ మేకువైనావే....! |
| 22. | అర్థంబు కాలేదా వ్యర్థంబు నేలా .. మంత్రాల చెప్పాను, యంత్రాలు వేసాను..సంస్కృత పాఠాలు<br>ప్రచురించ లేదే? తేటయిన తెలుగులో ఘాటైన మాటలో చెప్పానురా కన్నా విన్నావనుకున్నా....! |
| 23. | కాళిదాసై కవిత్వమే చెప్పలేదే.."కిం, కస్త్వం, కోహం" అంటూ కష్ట పాఠాలు నేనడగ లేదే<br>నీవెవరు కన్నా, నేనెవరు చిన్నా..నను చేరుటే మిన్న అన్నాను, ఎన్నో సారన్నా....! |
| 24. | తేట తెలుగులో చెబితే తేలికై పోతానా..అర్ధం గాని మాటల వ్యర్థుడా, వ్యర్థమే..పిల్లంటే తెలియదే,<br>మార్జాల మేలరా..ఏ భాష, ఏ పాట, ఏ నోట నేనన్న గాని భావ మెరుగని భక్త నేను భగవంత....! |
| 25. | బంధించు మనసులో బంధించు నన్ను.. బాధించ బోనింక ఏ బంధముల్ నంచు<br>సారె కెన్నోసారి... సారె, సారెకో నేను .. తరచి, తరచి చెప్పి అలుపు వచ్చెనే గాని....! |
| 26. | సాయన్నా అంటూ శరణన్న నను అంటూ..నీవొత్తు వేమో కాంక్షించితినే గాని నది కలగా మిగిలే<br>కాలమే మందు ఖర్మమే మందు ..ఈ ధర్మమే మందు, భవ బంధమే మందు....! |
| 27. | ఏ మందు, ఏ విందు, ఏ జపము, ఏ తపము, ఏ రాగ, ఏ భావనా పొందు జేర్చు ఈ కాలమే మందు<br>భక్తుని కొరకై భగవంతుడే దిగివచ్చె....! |
| 28. | వేయి మాటలు నింకేమిటీ, నే చెప్పబోను...వేసారి పోయినాను, ఇది చివరి సారి<br>వెదుకుతూ వస్తేనే నా పదము జేర్తు ... పరిగెత్త పనిలేదు, ఆగి అర్థించు....! |
| 29. | అరచినా, పిలిచినా అరయ లేవింక నీవేడ, నేనేడ నా వెఱ్ఱి కాని<br>నా నీడైన నీకు అందంగ లేదు అహో భగవంతుడే భక్తికి భక్తుడై దిగివచ్చె....! |
| 30. | భక్తాద్రి భంజన భక్త ప్రభంజన కోటాను కోట్ల భక్తులే ఉండ నీ కింత భక్తి సెప్పంగ నేల<br>ఓరోరి నీ బ్రతుకు బొంత కుండల్లో ముంచ ముగియన్ గానరా ముక్తేటి నందేను....! |

(3) (18-10; యాభైవ రోజు)

| | |
|---|---|
| 31. | అడిగినన్ లేదనకుండ ఇచ్చెద నంటినే అడిగిన వరముల్..పదమంటినన్ పదకైవల్యము జేర్తు నంటి<br>పదే పదే చెప్పినన్ నమ్మశక్యం కాదా ! నీ సఖ్యత గోరి చెప్పిన సఖుని పల్కుల్ సమ్మతి లేదా !<br>పదే, పదే గురువు, దైవముల మార్తు అదేల మాసిన వస్త్రములను కొంటివా....! |

| | |
|---|---|
| 32. | రాజ మార్గము, నే చెప్పిన దోవ నుండగ .. నీకేల సందులు, వంది మాగధులు వ్యర్థములైన దోవల్ కాదా ! నే నేటికీ చెప్పిన మాటలు నూటికి నొక్కటైనన్ .. అవురా ! పాటింతు వవురా ! దివ్య పదమున్ చేరన్....! |
| 33. | సందు, సందున నేను సద్గురువైనాను..మనసు, మనసున నేను మథించు మన్నాను అన్య మార్గము లేల, సరికొత్త పోకడ లేల..సందు దోవల పోక...! ఇది సాయిసద్గురు బోధ...! |
| 34. | పుట్టగానే నాదు పదముల్ పట్టు ..అదృష్టవంతుడు వేలలో నొకడే ! కాగల కార్యముల్, హారముల్, క్షుద్ర కోరికలు తీర్చుటకై నను చేరి కోరుదురే కాని, కోర్కెలేకున్న నా పదమెవడు పట్టెడి వాడు....! |
| 35. | నీ మనసు కంటిన అజ్ఞానము బాపి ..కోర్కెల గుఱ్ఱాల కళ్లాలు నాకిచ్చేయి కదలింతు నిను కాదనక సమయోచిత .. వాంఛితార్థముల్, తీర్చెద, తీర్చి దిద్దెదన్....! |
| 36. | కోర్కెల తలకిందులై తల్లడిల్లు బ్రతుకులన్ ... సమంబు జేసి నిర్వికార నిశ్చింత నిర్వికల్ప సమాధి జేర్తున్ ...కన్నులు మిటకరింప నేటికీ.... ? |
| 37. | కనిపించ లేదకో నా కరావళుల్..నీ పద సందోహములన్ కదలిచ్చు చేతులెత్తి నాశీర్వదించె చేర్పించెద నిశ్చింత నుండగ నిజమిది నమ్ముడు..సాయి సద్గురు సంబోధనల్....! |
| 38. | నన్నమ్మి కొలిచిన కొదువన్ సేయబోను వారికేనాటికిన్ కుదురు లేని మీ బ్రతుకుల కూడు బెట్ట నాకేటికిన్....! |
| 39. | కూరిమిన్ చెప్పినన్ విన మీబోటికి ఓర్పున జెప్ప, ఒక్కటి వేసినచో బుద్ధొచ్చు నా వ్యర్థపు మాట లేల....! |
| 40. | నన్నమ్మిన్ నేనాడు అచ్చర జేసినావే ..గంట, అరగంట, పావుగంటకున్ ఆ దొంగ వలె గంటన్ చూచుచున్న నిన్ను క్రీగంటన్ .. నే గంటిన్, నా కంట పడక నుంటివా మనస్ఫూర్తిగా అర్ధ గంటైనన్ నను నమ్మి .. సేయగ లేని అర్చన లేలరా ! అర్భకుడా....! |
| 41. | నిను నమ్మి కొండలు, కోనలంటిన.. నీ కోర్కెల్ కనుగొంటినా తీర్చు నవురా ! నిను సొంతము కనుగొనంగనే....! |
| 42. | నీ కోర్కెను కొలిమిన పెట్ట ..ఆ గంట ఒకటి గణ, గణ అనుచు నేల మ్రోగింతువు ! నీ పూజల రణ, గొణ ధ్వని నా చెవులన్ పెట్టంగ బోతినా చెవులన్ చిల్లులు పడ నీ చిల్లర కోర్కెల ధ్వనుల్....! |
| 43. | పిల్లల పగిది గొల్లున రోదనల్ .. గొఱ్ఱె మందలై చేసినవి చాలు, చాలు జల్లుమని వరాల నివ్వ నీ కొంగ జపాల నమ్మి .. నే నేవరను కొంటివి....! |
| 44. | లోకాల ముంచు తెల్వి తేటలు నీకుండిన ఉండుగాక .. లోక, లోకాల ఏలేటి లోకేశుండ శ్రీసాయినాథుండ నను కనులన్ గనవే....! |
| 45. | ఇది చాలదనుచున్ కో ! ఇంక నిధులేమి కోరను ..నీ శంఖారావముల్ నా చెవులను చిల్లులు పడ జేసెద వేటికి ! మెచ్చితిన్ పో నీ పూజలు....! |

| | |
|---|---|
| 46. | నీ పూజార్చనల్ అర్పణ లేని బ్రతుకుల్ .. సంతర్పణ లేని భోజనముల్ కొబ్బరి లేని కాయలా,<br>నేనున్ తీర్చులే ! అర్థకుడా ! నను నమ్మని నిను నమ్మి వరములు నేనిత్తు ననుగొంటివా....! |
| 47. | అధ్యాంతములైన నా అడుగుల చెంతన్ .. నిన్న, మొన్న కనులిప్పిన నలుసువు<br>నీ బ్రతుకులు ఏటికి లేని నలుసు చేసుకొనలేని నిండుగ నా కర్పణ జేసుకొనంగ లేని....! |
| 48. | మదోన్మత్తుడవా అంధుడివా ! మంచిగ చెప్పినన్ .. నన్ను వంచించుట కేల నాలోచింతువు,<br>నా కన్నుల దెరచిన, కాలి నలుసుకు రావు .. కళ్ళు తెరువుము కన్నా....! |
| 49. | కష్టములు కల్గిన నీ కన్నుల్ .. కన్నీటి అక్షయ పాత్రలుగ జేసి.. కావడిలోన పెట్టేది కాలాంతక మానవా !<br>కపటము మాని నిష్కపతివై నను శరణన్న నాడే కనికరించెదలే ..<br>కపటము వేషము మానునే సాయినాథుండ....! |
| 50. | పుట్టిన నాడే నేర్చితివి అమ్మకు ముద్దుల లంచం, అయ్యకు అడిగిన దక్షిణ లిచ్చిన ఆటల లంచం,<br>సఖులకు పాటల లంచం, గురువుకు దక్షిణ లంచం,<br>కంచము కన్న మీ ముందర లంచమే కంచమైన సుఖమేముందిరా....! |
| 51. | ఆ లంచపు బ్రతుకుల నంతట నూరకుంటివా ! కమలాకాంతుడైన నా పదముల జేరన్<br>ఏరా ! లంచం ఏమని సూపెదవు....! |
| 52. | పది రూకల నిచ్చా, దక్షిణ లంచం, నే నిచ్చెద ననుకొంటివా పది లక్షలు<br>ఓ కంచర గాడిదా ! నీ లంచాల బ్రతుకేల..? వంచనల మానవా ! మానవా !<br>మీ మంచం కాటికి పట్టిన మాటిన చావని మీలాంటి మదాంధ భక్తులన్ మరి కాంచ లేదెందులన్....! |
| 53. | ముచ్చటన్ ముందు నిలిచి ముద్దు కుమారా ! నా సన్నిధికి చేరవచ్చు రా ! రా !<br>నా ముద్దుల దీర్చు, నిను సుధా పయోధి వంచు....! |
| 54. | సుద్దులన్ నేర్పింతునని మురిపము మీద పిల్చినన్ ముందుకు రాలేవు గాని .. అడ్డదోవలన్<br>అమ్మల, బాబమ్మల, యతుల, మతులు లేక నను సూపింతురని నాశ్రయించినన్...<br>నవ్వుల పాలవుదువే గాని, నను గాంచు దగ్గర దారి అది కాదయా....! |
| 55. | కొండలన్, కోనలన్, యాత్రలన్, క్షేత్రమున్, ఆలయంబులన్, దొంగ సన్యాసులన్ నను<br>కనుగొన లేవు, కనలేవు .. కన్నుల ముందర నున్న నను కాంచలేక, సందులన్, గొందులన్,<br>ఎందున్ దిరిగెదవు, ఆపన్నులన్ గావ ఆర్తత్రాణ పరాయణుండ సాయినాథుండనై ఉంటిన్ నీ అండ....! |
| 56. | రాచ బాటను జేరు - రాజిల్లు నీ బ్రతుకు .. అడ్డ ద్రోవల నేల - అడుసు ద్రొక్కగ నేల, ఆ పైన బ్రతుకంతా<br>ముగిసేను కాలము .. సదా నన్ను నమ్మి స్మరించు నాడు సతతము నిను జేరి తలపింతు దారి....! |
| 57. | జనియించు నాటి నుండి తుది నాటి వరకు .. నను స్మరించిన వాడే సాయి నారాయణుండై<br>భువి దాటి, దివికేసి, దీపించ గలడు .. అంత్య కాలము వరకు అర్థించు వాడు |

| | |
|---|---|
| | ఆది నారాయణుండై భాసిల్ల గలడు .. నీ భావమెటులున్న నటుల నే జేర్తు....! |
| 58. | తుది నాడు, తుది మాట పల్కగ నీ బ్రతుకు తుది అవునేమో? ఆది నుండి మొదలు ఆద్యంతమై గొల్వ ..<br>ఆది నారాయణా అని మనసారా తల్వ ఆనాడే నిను జేర్తు అల విష్ణుమూర్తినై....! |
| 59. | తుది పలుకు, మరి పలుకు సాయిరామ నామ పారాయణై .. తుది సారి చేరేవు శ్రీమన్నారాయణుండవై<br>నీ భావ మెటులో ! నిను జేర్తు నటులే .. ఇది సాయి మాట, ఇది సాయి గీత....! |
| 60. | అర్థమైనన్ చాలు, బ్రతుకు వ్యర్థం సేయకు .. నిద్రలో కొన్నాళ్ళు, బాల్య ముద్రలో కొన్నాళ్ళు, అజ్ఞానమున అని ఇంకెన్ని నాళ్లో? ముదిమిన కొన్నాళ్ళు, యవన మదమున కొన్నాళ్ళు, రోగాలు కొన్నాళ్ళు, రొచ్చుల కొన్నాళ్ళు, ఆశల ఉచ్చులో కొన్నాళ్ళు, పొట్ట కూటికై, కట్టు బట్టలకై, పుట్టు పిల్లలకై, పుట్టేటి పుట్టెడు చింతల కొన్నాళ్ళు, పుట్టి మునగక వచ్చె? నీ ఉసురు తరగగ జొచ్చె ఇంకెన్నడుర నన్ను, తలిచెది కొలిచేది? |
| 61. | పిలిచి చెప్పిన వినవు .. బ్రతుకు ఉచ్చులో బిగిసేవు ముగిసేటి బ్రతుకంత<br>కాల ఖర్మము కరగం, చెందెదవు కాల ధర్మము .. కాల మాసన్నమై కన్పించు చున్నదే....! |
| 62. | కన్నీరు నా కొచ్చె ! నీ కాలమా ముంచుకు వచ్చె.. ఏపాటి నను జేరు మార్గాల ముగిసేను,<br>మించి పోకకు ముందే నను గాంచుమన్నా .. దూరాన నేను లేను, నీ దవ్వునే ఉన్నాను....! |
| 63. | చాలన్నా నీ వన్న, కాల విష సర్పాలు, బుసలు కొట్టుచు వచ్చె, కాలుడా పాశాలు కారణము<br>చెప్పగనే వేయు, కన్ను మూతువేమో..కాలంబులో నీలాటి..వేలాది, వేలాది వేల, వేల జీవంబుల్..<br>నా కన్నుల ముందరే కాలంబునన్ నసువులు నర్పించిరి - పశువులై వినక పరితపించుచు<br>పల్కిన ప్రియ భాంధవుని....! |
| 64. | తుది మాట — 'శరణన్న' నీ మాట పాలింతు నే పూట సాయి అన్న శరణన్న నేనున్న కానగ....! |
| 65. | రోజులో నిరువది నాల్గు గంటలలో..ఒక్క నిముషంబైనన్ నీ మది నాపై నిల్పిన జాలునే !<br>గంటల కొద్దీ పూజల్ — ఘడియల హరించునే కాని..నీ మానసమును నిల్ప నొక అరగడియ చాలదా....! |
| 66. | పూలు, పండ్లు, కొబ్బరిచిప్పల్, వడపప్పు, ఉండ్రాళ్ళు, నవ షడ్రసోపేత మైన నైవేద్యముల్ ..<br>నే నేనాడు నాశించనయ్యా? గంటల కొద్ది కాలము హరింతువు నదే వాటికి !<br>ఘడియ మాత్రము నీ మనసు నివేదన చేయుము సంతృప్తి నొందగ సర్వ సంభోజ్య తృప్తుండనై..<br>సదా, సదమల మతి వవుదువు నను కనుగొన నీ సాయినాథుండనే....! |
| 67. | జీవన భృతికై మీ జీవముల్ కొదువగ బెట్టి .. పోదురే ఏ వేళలన్ : ప్రొద్దుల్ పుచ్చక కొలువున మెక్కుతారు,<br>ముప్పొద్దుల అరగడియ నైనన్ ఆలస్యము భరించలేక .. పండుటకు, తినుటకు, చిల్లర, మల్లర<br>పనులకై, విలాసములకై, నీ విలువైన జీవితము అరగనీయక..ఆయుష్ హరింతురే గాని, నెంతగన్ చెప్పిన<br>మీ జీవితపు పొద్దుల్ సాయినారాయణున్ సన్నిధిన్ .. సంతృప్తిగ గడపరే మీ జీవితములన్..? |

| | |
|---|---|
| 68. | ఎన్నడు బాగుపడి నేర్తురో ! సర్వస్య శరణాగతి యన సదమల మతి చేయ<br>ఈ సాయిగీతన్ అన్నా, విన్నావా అన్నన్న నిన్ చేర్చకుండునే ! కైవల్య పదము....! |
| 69. | నా పదముల్ విన నొక పొద్దైన పుచ్చగ లేదు .. వ్యర్థముగా ఏటికి నొక్క పొద్దుల్, ఉపవాసముల్,<br>వ్రతముల్, నోముల్, భజనల్, వ్యర్థపు ఉపన్యాసముల్ .. నాదు వాక్యంబుల్ కర్థంబు చేయక,<br>నన్నరయ లేక వ్యర్థపు పొద్దులు పుచ్చక మయ్యా....! |
| 70. | నీ నిజగుణము సుంతైన మార్చగలనని నింతయు చెప్పితిన్.. బొగ్గున్ పాలన్ గడగ పోవునా<br>నిజ రూపము? నా పాదముల పొందు నీకేల? పో? ముందు....! |
| 71. | కాలమున్ కరువ కాలుడ హసింతు నవురా ! నీ కథల్ కడలిం జేరు, కన్నీటి అలలై<br>తుది లేదు.. నీ మది నాయందు లేదు.. భగవంతుని పొందు, ఇక లేదు ముందు, మున్ముందు....! |
| 72. | అలలై అర గడియలో పగటి కలలై, విరిగి బడు కెరటంబులై ఆ కడలిన్ మరి, మరి పుట్టి<br>మరిన్ ముక్కల్ నీ జీవితంబుల్ మరి పుట్టి, మరి చచ్చి, ముగింపే నాటికో....! |
| 73. | తుకువా, నీతుల్ నీకు అంతుబట్టునే .. పలువా, నా మాటల్ నీకు ఏనాటికి పట్టునే !<br>నీ తుంటరి బ్రతుకునన్ నా అండన్ లేక ఒంటరివై ఏకాకిలా ఏకాకి వవుదువో..?<br>నా కన్నుల నీరు చిందెదే గాని కరిగింతు నవురా నీ కాల ఖర్మమున్....! |

(4) (19-10; యాభై ఒకటవ రోజు)

| | |
|---|---|
| 74. | చెప్పితి నింతవరకు చెప్పిన వేదముల్ చెప్పంగన్ నీకు నే చెప్పినన్ గురుతుకు రావు, మరి గురి ఉంటే గదా! |
| 75. | నీతుల్ నూరి, నూరి నీకున్ మద, మాత్సర్యముల్ కలుగ కుండక..గిన్నెల్, గిన్నెల్, గిరగిర నింపి<br>నీ గళమున వొంపినన్, నే చెప్పిన నీతి శాస్త్రముల్ లెక్కన్ సేయక<br>నీ పక్కన్ నాతులన్ జేర్చెద వేటికి ! అది ఆరో శాస్త్రమా....! |
| 76. | కోతివి గాక ఈ పగిది సుమతివై సుబుద్ధుల చెంతన్ చేర చింతన్ సేయుము చెక్కిలి నొక్కి..నా పక్కకున్<br>వచ్చి, చేరమని పదే, పదే చెప్పితి పసందౌ మాటలు నిన్ కసుగందని తలచి నేనెంత చెపుదున్....! |
| 77. | అడుగడుగున, అడుగులు తడబడ .. నీ బుడి, బుడి నడకల తప్పటడుగుల్ సరిదిద్దుచు,<br>అడగక మున్నే కరమందించితి నా కంటికి నీరు తిరుగ కంట గింపా?<br>తప్పుడు నడతల జొచ్చెదవేల? కాదే బుడతవు శిష్యా..? |
| 78. | నీదగు గాఢపు మమతల మూఢపు నిద్రల ముద్దర సుద్దిగ మొద్దు వవుదు వేని,<br>ఇత్తరి ఈ చిత్తడి నేలల నిల దొక్కగ నిలుపుము మనసు నాపై శిష్యా....! |
| 79. | నీ ఇంద్రియ ధేనువులన్ నిల్పలేక విషయ వాసనల గ్రాసము గ్రోలగ హరిపద సరోరుహ మాధుర్యముల్<br>గ్రోలంగ నేర్చునే, కట్టుము, గోవుల పట్టుము మనసున నేకాగ్రతన్....! |

| | |
|---|---|
| 80. | హరి పదములు పట్టని బ్రతుకొక బ్రతుకా ! భగవంతుని నామము గ్రోలని గళము విష గ్రంథుల నింపి,<br>ఏ ఔషధముల్ పోసినన్ విషమించును గాని వేదాంగ విషయముల్ గొంతున్ దిగునా..? |
| 81. | గొంతెమ్మ కోరికల, కొంగ్రొత్తపు రీతుల సుడి గుండములై గిర, గిర త్రిప్పుచు, ముంచగ వారధి లోనన్ నిన్<br>త్రేలనిచ్చునే ! గోపాలుని నామము సుధారస పానములు గ్రోలిన నీ జీవిత నావ<br>నవ రసములన్ గ్రోల జేర్పింతు నా దోవన్, నే నెచ్చెలికాడనై....! |
| 82. | నే పిలుపునన్, పలుకునన్, పలుకు, పలుకునన్..భక్తి రస భావముల్ భావ రాగమై<br>భవమున్ దాటించు .. ఝల్లు, జల్లున నవ జ్యోత్స్నలు వెన్నెల వెల్లులై వెల్లి విరియన్<br>ఆ వెన్నెల దొంగ నీ ముందర నిల్వడే ! ముద్దు గోపాలుడై....! |
| 83. | వెన్నలు దిన్నవాడు, నీ వెన్నెల సరిగాడు, నీ పెన్నిధియై, నీ పిలుపందు కొన తన సన్నిధికిన్ జేర్చ<br>సరగున వచ్చున్, భక్తిన్ భావమున్ గోపికవై తరించ ఆ గోపాలుడు గోవు పగిది పరుగున్ రాడా....! |
| 84. | భక్తిన్ పిలువ భగవంతుడు కృష్ణ పరమాత్మయై - భువిన్ బృందావన వనమై భాసించగయే<br>మందార నవమాలికల నల్లి ఆ భక్త మందారుడే - గోపికవైన  నీ గళమందున్ వేయక పోడు....! |
| 85. | భక్తిన్ తెలియగ లేవు, ముక్తిన్ పొందగ లేవు..సూక్తిన్ నే చెప్పిన సూక్తిన్, మౌక్తికమా నాచరించినన్....! |
| 86. | నిద్దర ముద్రల మూఢమతివై..అజ్ఞాన నంధకారంబునన్ గడిపి వేలకు ఏండ్లు, వెయ్యి వేల జన్మంబుల<br>వెనుకకు, వెనుకకు పోవ నేల గోరెదవు? మెలుకవ తెరలన్ చీల్చుక వచ్చు మరి కొత్త జన్మలన్,<br>కొంచెంబైన యోచన చేయ విజ్ఞాన వెల్గులన్ నింపిన..ఆ వెన్నెల దొంగ నీ జన్మ లయించి..<br>క్రీగంటన్ తన గళమున్ చేర్చు కొనన్ ముద్దు గోపాలుడై ముందుకు రాడా....! |
| 87. | వేదాలన్ వంటం బట్టించు కొనగలేవు నీ కాయము చెమట కంపే నీ కింపుగా నొప్పున్<br>మంత్రంబుల్, జప, తపముల్ ఆచరించగన్ లేవు విషయ వాసనల్ వివిధ రీతుల్ నిన్ అణగ దొక్కన్....! |
| 88. | ఇంద్రియముల్ హయములై ఇచ్చన్ వచ్చు మార్గములు పయనించ కళ్లెముల్ వేయగ లేని శిష్యా?<br>శ్రీకాంతుని జేరు దారెటు కాంతువు? లోభ, మోహముల్ నిన్ నావేశించ అడుగడున్,<br>అట్టడుగుకు పోయెదవు గాని....! |
| 89. | శ్రీకృష్ణ పరమాత్మున్ జేరగ నీవు, జేరంగలవా ! భక్తి భావమున్ పొందగన్ నే భావము నిన్ ప్రదీప్తుల్<br>చేయంగ లేదే? ప్రేమ మార్గమున్ గోపికనై అనుక్షణముల్ గోవిందునికై పలకరింప సులభ తరమా....! |
| 90. | గోవు వలె నిన్ పొందన్ కనువిందున్ పరుగున రాడే జగము బృందారవన మందున్, మందన్ గలుపు<br>గోవు వలె భక్తిన్, గోపికలై దీపింపన్ గోవిందున్ కలిపి లయించుట సులభ మార్గము సుమ్మీ....! |
| 91. | పదునాలుగు భువనంబులు విదితంబుగా పసివాడైనన్ నా కుక్షిన్ నిలుపుకొన్న సులభముగానే<br>పదునారు కళలన్ పరమానంద మూర్తి నవుచు పుట్టిన శ్రీ కృష్ణుడ, చిటికెన వేలున్ నెత్తితి<br>గోవర్ధనగిరి నెంతో సులభముగానే....! |

| | |
|---|---|
| 92. | పరమాత్మన్ సేర చెప్పిన రీతిన్ చెప్పినా..మరి, మరి మనము నొచ్చెన్, బహు భారంబై ! కాదే మూర్ఖుల మనసు రంజింప సులభ తరమున్ గాక ఇన్నిటి కంటెన్ మీకు చెప్పన్ బహు భారంబాయెన్....! |
| 93. | ఇల మోసితి ఆదివరాహ మూర్తినై - సృష్టిన్ చేసితి ఆ విధాతనై,<br>ప్రకృతిన్ రచించితి రకరకంబుల విరచిత మొనరించితి విరించినై....! |
| 94. | దనుజులన్ దునుమాడితి విష్ణుమూర్తినై - రావణున్ జంపితి శ్రీరామచంద్రుడనై<br>ప్రహ్లాదున్ గాచుటకు నరసింహమూర్తినై - హిరణ్యకశిపున్ జీల్చి చెండాడితిన్....! |
| 95. | మత్స్యమై సృష్టిన్ మునగనీక పడవన్ లాగితిన్<br>మందరగిరి పర్వతంబునన్ కూర్మంబై మోసితి కూరిమిన్....! |
| 96. | బలిన్ పాతాళ మంట దొక్కితిని నెత్తితి వామనావతారంబునన్ - దిక్కున్ దిక్కు, దిక్కు దిక్కై<br>దిక్పాలకుండనై బ్రోచితి సులభంబునన్....! |
| 97. | దుష్ట కంసున్ వధించి శిష్ట పరిపాలన్ జేసితి - అది మధిక సులభతరమే....!<br>రాత్రైతి, పగలైతి, దివినైతి, భువినైతి ఆది శేషుండనైతి - లోక లోకాల మోసితి నది సులభతరమే....! |
| 98. | భువన, భువనాంతరంబు — భువనముల్, భవనముల్, అండముల్, పిండముల్, గిరుల్, తరుల్<br>అందందు నారూపు — అందె సంతరించుకొంటే ... అది ఎంతో సులభ తరమే....! |
| 99. | గుణములన్, గణములన్, అగ్నిన్, జలధారలన్, జంతువులన్,<br>అందందు నేనయితి - నానా గుణముల్ నేనయితి అది ఎంతో నాకు సులభతరమే....! |
| 100. | రహించితి, దహించితి, లయించితి, నర్తించితి, వర్తించితి ఆర్త నారాయణుల బ్రోవంగ, అవతరించితి....! |
| 101. | అవధూతల అవతారంబులనై శ్రీ పాద శ్రీ వల్లభుడనై, నరసింహ సరస్వతినై, మాణిక్య ప్రభువునై,<br>అక్కల్ కోట మహారాజునైతి .. ఆ కాలమునందే ఆర్తుల దుఃఖాల పోనణచి కరుణ శిరుల<br>వెదజల్ల శిరిడీ సాయినాథుండనై వెలసిల్లితి ! నది నెంతో సులభ తరమే....! |
| 102. | ఇన్ని సులభతరమైన నాకు .. అలుసను కొన్న అధమాధమ మానవుల మనసున్<br>భక్తిపై మరలించ గాకన్ పోతినే ! ఒక గాటికిన్ గట్టిన పశువుల కన్నన్<br>పరమ హీనాతి హీనులైన మీ మనసున్ మళ్లింప కాదు....! |
| 103. | ఇన్నిటి కిన్ని, ఇంకెన్ని అవతారము లెత్తినన్.. మారంగ బోరు మరి మార్చంగ వచ్చునా<br>శుభ తరుణం ఈ కలికాంతమో? మరో కల్పాంతరమో....! |

(5) (20-10; యాబై రెండవ రోజు)

| | |
|---|---|
| 104. | అనన్య ప్రేమన్, భక్తుల్ నను నుతింతురేని, నిత్తున్ మోక్ష సంప్రాప్తముల్, నిరంతరమున్ నిష్కామ భావనుల్, నాదగు కీర్తనల్, సదా నాలుక పైనన్ సేయ నారాయణున్ చేరెదరే నిష్ఠతన్....! |

| | |
|---|---|
| 105. | సకామ భక్తుల్ నిష్ట దేవతల..వారి, వారి ఇష్టార్థములన్ పూజల నందు చున్నన్<br>సాగరమున చేరెడి నదుల భంగి నానా విధముల్ నన్ జేరుదురు నవ భక్తులన్...! |
| 106. | సమస్త మార్గముల్, సమస్త రూపముల..జగతిన సర్వస్వమున్, సర్వేశుడై భాసింతున్..నే రూపున్<br>సేవించిన, ఏ పేరున్ దలచిన ఏ దేవతల నర్చించిన, నాకు పూజించిన గాక నీ పూజ లెవరికి చెందు...? |
| 107. | విశ్వ వ్యాప్తుడను, విశ్వ రూపుండను, నిరాకరుండన్, నిర్గుణుండన్<br>ఏ భావమున మీరే దేవతల్ కొల్చిన ఆయా దేవతల గుణంబుల జేర్పింతునే నాదగు పదముల్....! |
| 108. | జగంబుల, జలంబు మంచున్ ఏరీతి కప్పెనో? జగజ్జనకుండ, నాదగు జీవన జ్యోతుల్<br>జగమంతయు నా పగిదిన్ నిండియుండు....! |
| 109. | నిర్గుణ మూర్తిన్ ననుచు నాదగు రూపమున్..నీవెక్కడ భావించగ లేవనుచున్,<br>సగుణ మూర్తినై మానవ రూపెత్తి మీ ముంగిటన్ తిరిగిన గుర్తింప నేర్తురే...? |
| 110 | ముష్టివాడనుచు అతి కష్టత బిచ్చము పెట్టగ నేడ్చెడి మీ ఏడుపుల్, రోదనల్, నా చెవులకున్ రోతన్ పెట్టగ<br>మోక్షం అందగలేని మీ ముష్టి బ్రతుకుల్..కడతేర్చగ కదలి వచ్చితి సాయి మూర్తినై....! |
| 111. | వేలకు వేలడిగితినా? నా చిటికిన వేలికిన్ నందని నీ బ్రతుకుల భవ బంధముల్<br>బాప పుణ్యపు మార్గమున్ జూప ఓ పిడికెడు మెతుకులకే లేదని వాపోయెదవో...? |
| 112. | పిల్లికి బిచ్చం పెట్టని పిసినారైనన్ విసిగితి కసగిన బ్రతుకునన్ కాకికి వేయు ఒక్క ఎంగిలి మెతుకైనన్,<br>ఊరక పోనీక పుణ్యపు గడియలన్ నా చిట్టా కెక్కించితి, చిన్నా ! ఇది విన్నావా....! |
| 113. | ఫలమున్, పుష్పమున్, తోయమున్ ప్రీతిన్ నర్పించ సంతృప్త రంగాంతుడ నపుట ననుచు<br>నాడున్ చెప్పిన శ్రీ కృష్ణ భగవానుడనే ! ఈనాడున్ చెప్పితి సాయి పరమాత్ముడనై....! |
| 114. | కుక్కకు పెట్టిన రొట్టె ముక్కొక్కటైనన్, కాకికి పెట్టిన ఎంగిలి ముద్దొక టైనన్,<br>ముష్టికి వేసిన పిడికెడు బిచ్చంబైన, నీకున్ ముందు గతుల్ కల్గించుటకే....! |
| 115. | ముడుపుల్, ముద్దల్ నీ వయిష్టతన్ ఇచ్చిన నాకేటికి? అంటంబోను భక్తిన పిల్చిన,<br>కేలోడ్చి, మీ కాలుకి మ్రొక్కెద భక్తికిన్ బంటుగాదే ఆ భగవంతుడున్....! |
| 116. | "కృష్ణా" అన సేవించు వాడని ఆ నాడే భక్తులు చెప్పిరి భావన : సాయి పరమాత్మన్<br>సాగిలపడి మొక్కిన సాకనే ఏ సాకు లేక మీ బ్రతుకుల్ సద్గతుల్ చేర్చు నందాక....! |
| 117. | ద్వేషము లేల పెంచెదవు దోష రహితుండవై నా పదముల్ పట్ట<br>సకల కర్మల్ సేయ పరమేశుడై పాలింతు శుభ శుభ ఫల రూపముల నిత్తు....! |
| 118. | నీకున్ నంటగ నీకు శుభ ఫలంబు మిగుల్తు, అర్పించుము శుద్ధ బుద్ధివై సహృదయ మతివై....! |
| 119. | సమస్త ప్రాణులందు, సమ భావనల వర్ధిల్లు చుండున్<br>నాకున్ అప్రియ, ప్రియాతి ప్రియుల్, ప్రియ బాంధవుల్ కాదున్ నెవ్వరున్.....! |

| | |
|---|---|
| 120. | సమవర్తినే ! ఐనన్ నను భజించు భక్తుల ముదంబు పలుకుదు, నాతో సదా సమవర్తులై నిల్చెదరు<br>సదా సత్ లోకాల చేర అసత్తున్ సత్తుం జేతు, అసత్యము కాదిది సాయినాథుని సత్య వాక్యముల్....! |
| 121. | ప్రేమగా నన్ ఎవరు తలిచెదరో? నాతలపునన్ వారిని తలంతు<br>నేనున్ భక్తుల హృదయార విందమునన్ వర్తింతు భక్తవత్సలుడనై....! |
| 122. | భక్తి భావనకు పలుకుదు..భావించకు నీ భాగ్యమునన్<br>నా కొన గోటికిన్ నందగలేవు..అవురా గోవిందుని పొందు అంద నింత తేలికాయనా....! |
| 123. | ముక్కోటి దేవతల మీ మొక్కుల్ ముడుపులు కట్టి పెట్టినన్, ఇలవేల్పుల, పెద్దల, పూజ్యుల, పితృదేవతల,<br>గోబ్రాహ్మణుల, మంచిన్, ధర్మంబుల, పురాణముల, పంచ వేదముల వేటిన్<br>ఏది నీవర్చించినన్ అర్చన నొందుదు, నేనొక్క ఆది మూర్తుండనై....! |
| 124. | నే అనాది పురుషుండ నానా భంగుల, నానా రూపముల, నానా గుణముల<br>వర్ధిల్లుచుంటి నను చు, నానా రకముల ఆనాడే చెప్పితి....! |
| 125. | ఈనాడున్, నీ నాడిన్ పట్టకనే నీ వాడిన్ అంచు వేయి విధముల చెప్పి చూచితి..వావిన్, వరుసలున్ లేవు<br>నీవే భంగున నన్ను తలంతువేని ఆ రీతిన పల్కుదు అన్యుడ కాదు సుమీ....! |
| 126. | మిత్రుడ, బంధుడ, బాంధవ్యుడ, తల్లిన్, తండ్రిన్, భగవంతుడిగా<br>నీ భావన లందిన దర్శింతురు నను నానా భావములన్, నానా రూపములన్....! |
| 127. | నిత్తున్ నే మెచ్చిన నీ ఆత్మ రూపుండనై .. నీ ఎదుటన్ ఆత్మ సాక్షాత్కార మిత్తున్<br>ఎందెందో వెదకనేల మేధాగ్రణి వైతే ! నీ మనము నందే నుంటి కనగల వంటే....! |
| 128. | ఎక్కడ, ఎక్కడనో పలు తావులన్ వెదకంగ నేల ! తత్వమున్ తెలిసిన ప్రతి తావునన్ పరమేశు రూపము<br>పరతత్వ మేల జేసెదవు, పరమాత్మన్ నందు పరమున్ పొందు....! |

(6) (21-10; యాభై మూడవ రోజు)

| | |
|---|---|
| 129. | నవవిధ భక్తి మార్గముల్, నానారూప ధ్యానముల్, నానా తప యోగముల్,<br>ఎన్నెన్ని లేవు నాపై నీ మనసు నిలుపుటకు....! |
| 130. | అన్వేషింతువే ! నీ అన్వేషణలన్..ఆయుంతరగ జొచ్చెన్ ! అజ్ఞానమున్ అంధకారమై<br>క్రమ్మెన్ జొచ్చెన్ హరిన్ గానక..గిరులన్, తరులన్ పట్టిన కన్పించునే<br>కానుము నీ మది చెంతన్ చింతల్ బాపుకొన మార్గంబునన్....! |
| 131. | హరిన్ నమ్మి కొల్చిన, అవని అంతా హరి రూపు..మనసంతా భక్తి భావముల్ క్రమ్ము..హరి ఓం తత్ సత్<br>అన హరి ఒక్కడై తోచు..ప్రణవ రూపియై పరికింపన్ సృష్ట్యంతన్ పరబ్రహ్మమే! పరబ్రహ్మమే సత్యమై<br>నిత్యమై, నిత్య సత్యమై, శాశ్వతమై భాసింపన్ ఆ బ్రహ్మమున్ కనగ బ్రహ్మాండమేమి గాదు....! |

| | |
|---|---|
| 132. | ఆ బ్రహ్మన్ నీయందు నిలిపినన్ - నీవే బ్రహ్మాండ మంది పరబ్రహ్మమవుదువే....! |
| 133. | నిన్నున్ నీవెవరో నిశ్చలతన్ నిలిపి నిజమును కనుమా !<br>నీ తనువు గాదు నీ తనువు అన అది నీ ఆత్మన్ గాదు....! |
| 134. | నీ ఆత్మ అనాది నుండి పరమాత్మ సొత్తే ! పరి, పరి విధముల, పరిజ్ఞానము లేక<br>పండిన పాపకర్మలన్ పరిహరించ పది జన్మల నెత్తినన్, నీ ఆత్మ పరమాత్మ నందునే.... ? |
| 135. | వేద, భేద భావంబొందకు భేదం భావం బొందినన్ రాగ, ద్వేష, రణ రంగంబులన్<br>ద్వేష, అసూయలన్ పడి అంతరంగంబునన్, పరమాత్మన్ గనంగ లేవు....! |
| 136. | సర్వం సాయి పరమేశ్వరుడటంచు - సర్వస్య శరణాగతి చేసిన నాడున్<br>సకల ప్రాణులన్, సకల జగములన్ - సాయి పరమేశ్వరుండై తోచు....! |
| 137. | పరిపూర్ణుడవైతి వేని పరబ్రహ్మానంద.. ఆ నంద నందున్<br>ఆనంద రూపున్, కృష్ణ పరమాత్మన్, ఇష్టంబున సేరంగ నేర్తువే....! |
| 138. | సకల చరాచర సర్వ ప్రాణులన్ సంచరించుచున్నది ఆ సర్వేశుడే ! మాయల నంది, మాయన పుట్టిన నీకు<br>కర్మల మాయల సేయగ లేక భేద బుద్ధుల జగమున్ పరికించ జగన్నాథుడు కంటంబడునే.... ? |
| 139. | ఈ మాయల చేధించక, ఏ మన్మోహనుని మదిం నిల్పంగ లేవనుచు.. మంత్రంబుల, తంత్రంబుల,<br>యజ్ఞంబుల, జపంబుల, నానా విధ భక్తి మార్గముల్, కీర్తనల్, శ్రవణముల్, సేవల్, నామ గానముల్,<br>దానముల్, ధర్మముల్ ఎన్నెన్ని లేవు నను జేరు మార్గముల్....! |
| 140. | ఎన్నంగన్ నీ ఆత్మ స్వరూపుడంచు, నిన్ నీవే ఆత్మ సాక్షాత్కార మందగన్<br>ఆ పరమాత్మ అందు మార్గముల్ అతి తేలికౌ.. ఆ పరమేశ్వరుడే చెప్పు, చేరు చేతన్ రాతన్....! |
| 141. | అజ్ఞానివై ఆవలి గట్టుకు దూరమై.. మరి నన్నందక లేక జగతిన్ సౌఖ్యముల్ పొందగ లేక<br>నారాయణుడేడటంచు నేటికి చేసెదవు ఆత్మ ప్రేలాపనలు....! |
| 142. | నీ ఆత్మ నుండి నంచు నీ ఆత్మ నేనంచు.. నే పరమాత్మ స్వరూపమంచు.. పట్టు, పట్టు పట్టిన నా పదముల్<br>పరంధాముని చేర్చెద ననుచు పలుకు పలుకునన్ చెప్పితి ఆలించిన కదా....! |
| 143. | ఆలింతువు ఆలి గోడున్ — శ్రవణేంద్రియాలన్..ఆ నారాయణు నామామృత ధారలన్<br>విన నిచ్చగించిననే విన్పింతున్ విశ్వ గీతికల్ అణువణువు పులకింతలు, ఇంతన్ వింటివే హరి కీర్తనల్....! |
| 144. | పరి, పరి విధంబుల పరికింతువు పుక్కిట పురాణముల్....<br>బౌరా ఆ చైతన్యమూర్తి చెప్పిన ముఖ్య పాఠాలు నీ మదిని గుచ్చిన కంటకము లాయెనా....! |
| 145. | ఏ కంటన్ నిన్ కందు నీ కంటికిన్ కన్నీరు దిరగ, కడు కష్ట కాలమున్ కాన్పించడే ఆ లోక నాథుండంచున్<br>గోడున ఏడ్చినన్ ఘోర కలి అంచు దూరినన్ నీ వాచాలత్వమే దోచున్ గాని<br>సుఖాలన్ నన్ ఏనాడైన తలచితివా....! |

| | |
|---|---|
| 146. | ఆ పరమాత్మ నా క్షేమంబు గాంచి 'సుఖ సౌఖ్యముల ఇచ్చె నంచు'<br>వదిలితివే దోసెడు నీళ్ళైన, ఏనాడైన తృప్తిన్....! |
| 147. | మృగతృష్ణల నీరు ద్రాగు మృగమా నీవు సంతృప్తిన్ ఇచ్చు బ్రతుకు<br>సర్వేశుడిచ్చినన్ సంతోషింతువను మాటన్ నా కలగా కాంచితిన్....! |
| 148. | కనుకన్ ఆ కమలాకాంతున్..కనగన్ నువు మునుగు కష్టాల కడలే నిన్ ముంచున్ ఏనాడో<br>నే కనన్ లేదని నిందల్ ఆలపించినన్ నారాయణున్ పొందుం జేర్చు నావికలా నీ అసంతృప్తి....! |
| 149. | చీకటిన్ క్రమ్మిన రాత్రులన్ గని చిమ్మ చీకటిన్ చిక్కితి ననుచు చింతనల్ చేయక బోకు<br>వచ్చున్ ధాత్రిన్ శరశ్చంద్ర చంద్రికల పూర్ణోదయంబు....! |
| 150. | మరి తప్పక వచ్చునటంచు తృప్తిన్ గను ఆత్మన్ ఇది దురాశన్ కాదు దుఃఖ జలధులన్ మునుగుటన్ కాదు..! |
| 151. | ఏరున్ నమ్మిన ఆ నీటికిన్..సుఖదుఃఖముల్ ఆవలి, ఈవలి ఒడ్డునంచున్ బొడ్డుఊడని వాడికైన అర్ధంబౌ !<br>నమ్మిన ఈ వేదాంతమున్ నారాయణుం జేర్చున్....! |
| 152. | అతడిచ్చిన బ్రతుకులన్ సంతృప్తిగ బ్రతుక నేర్చినన్<br>ఆ దరి, ఈ దరి జేరక నట్టేటన్ మునిగిన నాడు అసంత్రుప్తులౌ....! |
| 153. | నంద నందనున్ — ఆ నవనీత చోరున్, అందగ లేక పొందగ లేక..క్షణ, క్షణమునన్ క్షీణించు<br>క్షణములన్ గని..అఘోరించినన్ ఆనాడు అందం గలవే కృష్ణ పాత్రుని అక్షయ పాత్రన్....! |
| 154. | కాలందన్నితి రానాడు..ముందుంచిన నాదు ఈ రుపామృత నామ పానముల్<br>బృందారక వనమందున్ ఆ మురళీ నాదముల్ ఆస్వాదించన్ నేడీ జన్మల ఎత్తి యుండెడి వారా....! |
| 155. | కనిపించని దైవమును నమ్మగ లేరు..కనిపించినన్, ఆ భగవంతుని కానగ లేరు - నరులన్ కలసి పరుడిన్<br>గాక పదే, పదే నా యోగ మాయ నొంది పది రూపాలెత్తినన్ పరికించితిరే నను భగవంతుడంచున్....! |
| 156. | పరిపూర్ణుడైన నాడు పరమాత్మన్ పరికించన్ పనే లేదు ; ఇహంబు పరంబంతై<br>అణువణువున పల్కరించు ఆ పరమాత్మే నినున్, జ్ఞానోదయ పూర్ణుడవైతి వేని....! |
| 157. | అగ్నిన్, జలమున్, ఆకాశమున్, భూమిన్, సర్వ చరాచర జగత్తునన్ నిండితి నే పరమాత్మ రూపునై<br>ప్రతి క్షణమున్ పరవశమంద నీవు పులకింతల్ కలుగు పరబ్రహ్మం నందన్....! |
| 158. | నేనే క్రతువున్, యజ్ఞమున్, పితృ దేవతలన్<br>ఆ పితృ దేవతల కందించు పిండమున్, మంత్రమున్, జపమున్....! |
| 159. | హవిస్సున్, హవన రూపమున్, రక్షణల్, భక్షణల్, పుట్టుకల్, చావుల్, సర్వమున్,<br>సకల నామ ధేయంబులన్, నడిపించు నారాయణుడొక్కడే సుమా....! |
| 160. | పూర్ణుడ వైతివేని ఈ పరిజ్ఞానమున్ పరికింతువు సకల కర్మలన్,<br>కర్మ ఫలితములన్ నేనే ఇచ్చుచు ఉందున్! |

| | |
|---|---|
| 161. | నీ విచ్చగించ కున్నన్ నాకేమిటి..నీ పుట్టుక నిన్నడిగే నే నిచ్చితినా ! <br> నీ మరణం నిన్నడిగే వచ్చినదా ! నీ బ్రతుకు నీది గాదు — నీ చేష్టలు నీవి గావు....! |
| 162. | సర్వం నమ్మి ఆ చైతన్య రూపున్ చేతనల్ .. ఇంతన్ చెప్పినన్ ఇంగిత మెచ్చునేనని <br> ఇంతకి ఇంత తాళపత్రముల్, కాయితముల్, కలములు, సిరాల్ ఖర్చు గావంచున్ <br> నొక్కి, నొక్కి చెప్పినన్ ఖర్చగు కాలపు విలువన్ కానవే క్షణమున్....! |
| 163. | నే తండ్రిన్, తల్లిన్, తాతన్, తాతకు ముత్తాత తాతన్, విధాతన్ ఆది బంధువుడన్, పవిత్ర ఓంకారమున్, <br> ఋక్, సామ, యజుర్వేదముల అంతయు నేనే, జగమంతయు నేనై.. సర్వం నడిపించు సర్వేశుడైతిన్..! |
| 164. | చెప్పెడి హక్కున్న వాడిని, వాక్కునన్ శాసించ గల వాడినిన్, <br> జన్మలన్ నిచ్చు, జన్మ దాతన్, కర్మలున్ హరించు కమలాకాంతున్....! |
| 165. | ఎన్నెన్ని చెప్పిన, ఇంకెన్ని రీతుల చెప్పిన, ఏ రీతిన్ నను చేరగ లేని <br> ఈ నరుల లోకపు రీతిన్ వింతలయ్యె నాకు, కాన్పించగన్....! |
| 166. | కాన్పించినన్, కన జ్ఞానోదయంబౌ నటంచు.. కదిలి వచ్చితి, కన శిరిడీకి ఆ విధాతనే ! <br> కనువిప్పున్ కన నేర్చిన నాటికిన్ నా తనువున్ తరలించితి తనయుల అజ్ఞానమున్ గని ! |
| 167. | భక్తులందరి చేర్చు, కొనంగ ఆరాట మందితి నెంతో ! భగవంతున్ పొందగ లేక తరలిరే తర తరముల్....! |
| 168. | భగవంతు పొంద లేక తరలిరే.. తర, తరముల్, నా దరి చేర్చు కొనంగ <br> భక్తుల భవతరణిన్ దాటించ తరలి వస్తి ఈ సాయి తనువునన్....! |

ॐ ॐ ॐ